విశాఖ

# సంస్కృతి

తెలుగు మాసపత్రిక

వెల రూ. 20/-

ఏప్రిల్ 2015



చందన స్వామికి వందనం



మహిమాన్వితం శ్రీ వాసవి చరితం



RNI No.APTEL/2012/42810 POSTAL REGISTERED No.VSP-189 / 2013 - 2015

విశాఖ
# సంస్కృతి
తెలుగు మాసపత్రిక

సంపుటి : 3 సంచిక : 9 పేజీలు : 60 వెల : రూ.20/-

డో.నెం.53-20-16/2, చైతన్యనగర్, మద్దిలపాలెం, విశాఖపట్నం - 13

ఫోన్ నెం.9603076777, Email : visakhasamskruthi2012@gmail.com, our website : www.visakhasamskruthi.com

కథా చిత్రాలు : **బాలి**

## విషయ సూచిక


| | | | |
|---|---|---|---|
| చందన స్వామికి వందనం | 6 | శ్రమైక జీవన సౌందర్యం | 37 |
| శ్రీ రామాయణం | 9 | ఐఐటి మామిడిచెట్టు | 39 |
| వాసవి చరితం | 11 | " ఇల్లు నీవు కట్టుకో... | 41 |
| ఆదిమవాసుల జనజీవనం | 14 | కవితాగానం | 43 |
| సుస్వరాల జానకమ్మ | 17 | ఆకాశవాణిలో అణిముత్యం | 44 |
| చంద్ర గ్రహణం | 20 | హిట్లర్ ఆర్యుడు | 45 |
| సంతృప్తిగా వీడ్కోలు చెప్పాలి | 23 | స్మృతుల పరిమళం | 47 |
| అంతర్జాతీయ నృత్య దినోత్సవం | 25 | పూజాపత్రాలు ఆరోగ్యవారధులు | 51 |
| అవాంతరం | 28 | శ్రీమతి - బహుమతి | 53 |
| మెగా...భారతం | 31 | అవతార స్వరూపిణి | 55 |
| అనూహ్య | 33 | పనియే దైవం | 57 |
| గుర్తు చేసుకోవాలి | 36 | పద సంస్కృతి | 58 |

# ఎంతవారలయినా....

ఆశ పడటంలో తప్పులేదు. అది మానవనైజం. కాని దురాశ పడితేనే ప్రమాదం. మనిషిలోని ఈ రెండో కోణమే చాలా ప్రమాదం. అతి తక్కువ సమయంలో కోట్లకు పడగలెత్తాలి. ధనవంతుల జాబితాలో స్థానం సంపాదించాలి. విలాసవంతమైన జీవితం గడపాలి. ఈ తరహా ఆలోచనలు మనిషిని వివేకం కోల్పోయేలా చేస్తాయి. ఇబ్బడిముబ్బిడిగా ఆదాయం వస్తుందంటే ఎంతటి దారుణానికైనా ఒడిగడతాడు. అవతల వ్యక్తులు ఏమైపోయినా వీరికి అక్కర లేదు. తాము అనుకున్న ఆర్థిక గమ్యం చేరితే చాలు. ముందుగా చిన్న కంపెనీలను ఏర్పాటుచేస్తారు. మా కంపెనీల్లో పెట్టుబడి పెట్టండి, తక్కువ కాలంలో మిమ్మల్ని కోటీశ్వరులను చేస్తాం అంటూ నమ్మబలుకుతారు. కొంతమంది వెనకా ముందూ ఆలోచించకుండా వీరి మాయ మాటలు నమ్మి ఊబిలో చిక్కుకుంటారు. తాము అనుకున్న లక్ష్యం సాధించేవరకు మాటలతో, చేతలతో మభ్య పెడుతునే ఉంటారు. ఇదే సమయంలో మదుపరుల ద్వారా సేకరించిన ఆర్థిక వనరులను గుట్టు చప్పుడు కాకుండా చక్కబెడతారు. కొంతకాలం తర్వాత కంపెనీకి నష్టాలు వచ్చాయంటూ బోర్డు తిప్పేసి చేతులెత్తేస్తారు. .

స్టాక్ మార్కెట్ ద్వారా మదుపరులను మోసగించిన హర్షద్ మెహతా, కేతన్ పరేఖ్, డిపాజిట్‌దారులను మోసగించిన శారదా గ్రూప్ ప్రమోటర్ సుదీప్తసేన్, ఎన్ఎస్ఇఎల్ ప్రమోటర్ జిగ్నేశా, సహారా గ్రూప్ ఛైర్మన్ సుబ్రతారాయ్ తదితరులు ఈ తరహాలోనే ప్రజలను మోసపుచ్చారు. కొందరు అంకెల గారడీ సృష్టించి లేని లాభాలను ఉన్నట్టుగా చూపించి ఆర్థిక మోసాలకు పాల్పడుతుంటారు. సత్యం రామలింగరాజు కేసు ఇటువంటిదే. సహజంగా ఈ తరహా ఆర్థిక నేరాలు ఎప్పటికో గాని వెలుగులోకి రావు. ఐపి పెట్టడానికి ప్రయత్నించినప్పుడో, మదుపర్లకి డబ్బు సక్రమంగా వాపసు చేయడానికి అవకాశం లేనపుడో వీళ్ల బాగోతాలు బయటపడతాయి. హర్షద్ మోహతా తదితరుల ఆర్థిక నేరాలు దాదాపు అదేవిధంగా వెలుగులోకి వచ్చాయి. మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి.నరసింహారావు చెప్పినట్లు చట్టం తన పని తాను చేసుకుపోయింది. దీంతో వీరంతా జైలు ఊచలు లెక్కపెడుతున్నారు.



\- శిరేల సన్యాసిరావు

ఎడిటర్

చట్టానికి చిక్కకుండా ఈ తరహా వ్యక్తులు ఇంకా సమాజంలో చాలామందే ఉన్నారు. తమ పరపతి, పలుకుబడి ఉపయోగించడం ద్వారా గుట్టుచప్పుడు కాకుండా ఈ తరహా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. వీరికి రాజకీయ నాయకులు పరోక్షంగా అండదండలు అందిస్తున్నారు. మరికొందరు ఏకంగా రాజకీయనాయకుల అవతారం ఎత్తి చట్టాలను ఉల్లంఘిస్తూ ఆర్థిక నేరాలకు పాల్పడతున్నారు. పోలీసు, న్యాయవ్యవస్థలపై రాజకీయ జోక్యం తగ్గిపోవాలి. న్యాయమూర్తులు స్వేచ్ఛగా, సకాలంలో తీర్పులు వెలువరించడానికి అవకాశం కల్పించాలి. సిబిఐ, సిఐడి వంటి దర్యాప్తు సంస్థలపై పాలకుల పెత్తనం ఉండకూడదు. స్వతంత్రంగా నేరస్తులను విచారించడానికి అనువైన వాతావరణం ప్రభుత్వం కల్పించాలి. అప్పుడే ఈ తరహా ఆర్థిక నేరాలకు పాల్పడేవారిని కఠినంగా శిక్షించడానికి అవకాశం ఉంటుంది.

ఆర్థికంగా ఉన్నతస్థాయికి ఎదగాలని అనుకోవడంలో తప్పులేదు. కాని ఎదిగే క్రమమే సక్రమంగా ఉండాలి. అలా కానిపక్షంలో చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. అటువంటివారు ఎదో ఒకరోజు చట్టం దృష్టిలో పడటం ఖాయం. ఎంత ఎత్తుకు ఎదిగినా ఏదో ఒకరోజు పతనం కాక తప్పదు. జైలు ఊచలు లెక్కపెట్టడం తప్పదు. తలెత్తుకొని సగర్వంగా జీవించినచోటే తలదించుకోవాల్సి వస్తుంది. సత్యం రామలింగరాజు జీవితమే ఇందుకు ఉదాహరణ. ఆర్థిక నేరాలకు పాల్పడేవారందరికీ చివరకు ఇదే పరిస్థితేమో. ఎంతవారలయినా.....

# చందన స్వామికి వందనం

విశాఖ నగరానికి 15 కిలోమీటర్ల దూరాన అడవివరం గ్రామ పంచాయతీ పరిధిలోకి వచ్చే సింహాచల క్షేత్రం సముద్ర మట్టానికి 244 మీటర్ల ఎత్తున గల పర్వతంపై ఆహ్లాద కరమైన వాతావరణం మధ్య నెలకొని ఉంది. దక్షిణ భారత దేశంలో ప్రసిద్ధి చెందిన వైష్ణవ పుణ్యక్షేత్రాలలో సింహాచలం ఒకటి. చారిత్రకంగా 11వ శతాబ్ధి నుంచి వెలుగులోకి వచ్చిన ఈ మహా పుణ్యక్షేత్రం ఆంధ్రప్రదేశంలో గల అది ప్రాచీన దేవాలయం . హిరణ్యాక్షుని సంహరించిన వరహావతారం, హిరణ్యకశపుని సంహరించిన నారసింహావతారాల కలయికతో విష్ణుమూర్తి వరహ నరసింహునిగా వెలసినట్లు పురాణాలు చెబుతున్నాయి. సంవత్సరంలో 364 రోజులు స్వామి మూర్తి సుగంధభరిత చందనంతో కప్పబడి శివలింగంగా కనిపిస్తుంది. వైశాఖ శుద్ధ తదియ రోజునమాత్రం స్వామి నిజరూపంలో భక్తులకు దర్శనమిస్తారు. మార్చి, ఏప్రియల్ మాసాలలో స్వామి నిజరూపాన్ని దర్శించడానికి దూర ప్రాంతాల నుంచి భక్తులు యాత్రగా తరలివస్తారు.దీనినే 'చందనయాత్రగా' పిలుస్తుంటారు. గ్రామీణులు సింహాద్రి అప్పన్న పశుసంపదను చల్లాగ చూసే దేవుడిగా కొలుస్తారు. మొక్కులున్న వారు ఎద్దులు, ఆవులను తెచ్చి ఆలయానికి కానుకగా సమర్పిస్తారు.దీనిని తోడి పెద్దులంటారు. స్త్రీలు స్వామి వారిని పూజిస్తే సంతాన భాగ్యం కలుగు తుందని విశ్వాసం.

### మహోజ్వల చారిత్రక నేపథ్యం :

సింహాచలం పరిసర ప్రాంతాలు దేశాన్ని పాలించిన కళింగ సామ్రాజ్యం లోనివి. అందుకే ఈ ప్రాంతానికి కళింగ రాజకీయ చరిత్రలో దగ్గరి సంబంధం ఉంది. ఇక్కడ శిలా శాసనాలను పరిశీలిస్తే సింహాచల ఆవిర్భావం గంగ వంశ రాజ్యాధీశుడి కుళోత్తుంగ చోళునితో జరిగినట్లుగా తెలుస్తోంది. 11వ శతాబ్ధి నుంచి ఈ సింహాచల వైష్ణవ క్షేత్రంగా విరాజిల్లుతున్నట్లు ఆధారాలున్నాయి. కోణార్క్ దేవాలయాన్ని నిర్మించిన నరసింహాదేవునిచే 13వ శతాబ్ధిలో సింహాచల దేవాలయం పునర్నిర్మితమైనటున్న చరిత్రకారులు పేర్కొంటున్నారు. గంగవంశ రాజుల పర్యవేక్షణలో సింహాచలం వైష్ణవ పుణ్య క్షేత్రంగా ఖ్యాతి నార్జించింది.తదనంతరం కళింగ విజయాత్రలో కొండవీడు, కొండపల్లిల లో ప్రతాప రుద్ర గజపతిని ఓడించిన విజయనగర రాజు సింహాచలేశుని దర్శించుకుని దేవాలయ ప్రాంగణంలో విజయ స్థూపాన్ని ఏర్పాటు చేశారు. స్వామివారికి పచ్చల హారంతో సహమణులు, మాన్యాలు సమర్పించారు. సింహాచల



దేవాలయ స్తంభాలపై శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి విజయ గాధలను , స్వామి వారికి నాడు సమర్పించిన వివరాలను చూడవచ్చు. ఈ పుణ్యక్షేత్రం 1750 సంవత్సరంలో విజయనగర పూసపాటి గజపతుల ఎస్టేట్ పరిధిలోకి 1962లో దేవాదాయ శాఖ ఆధీనంలోకి వచ్చింది. మొదటి పి.పి.జి రాజు సింహాచలం దేవస్థానం అలువంశిక ధర్మకర్తగా వ్యవహరించగా ప్రస్తుతం ఆయన పెద్ద కుమారుడు ఆనందగజపతి రాజు ఆ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

### శిల్పకళా వైశిష్ట్యం :

సింహాచల దేవాలయంలో ప్రాచీన శిలాశాసనాలు చాళుక్య చోళులకు చెందినడి కాగా అధిక శాసనాలు గంగ వంశస్థుల కాలం నాటివి. వీటితో పాటు శ్రీకృష్ణ దేవరాయల కాలం లో తెలుగులో రాసిన శిలా శాసనాలు ఉన్నాయి. శిల్పకళా పరంగా చూస్తే సింహాచల దేవస్థానం ఒక విశిష్ట కోణంలో దర్శనమిస్తుంది. ఒడిశా, ద్రావిడ దేశపు సంప్రదాయాల కలబోతగా కనిపిస్తుంది. సింహాచల దేవస్థానం అసలు రూపంలో గర్భ గృహం, ముఖ మండపం (స్తంభాలతో ఉన్నది) ఆస్థాన మండపం (సమావేశ మండపం), తిరు చుత్తుమాల (జలమండపం) అదనంగా కళ్యాణ మండపం ఉన్నాయి. విష్ణువు ముఖ్యంగా నరసింహుని వివిధ రూపాలను మరెక్కడ చూడని విధంగా సింహాచల దేవస్థానంలోని రూప మండపంలో చూడవచ్చు. నిలుచున్న భంగిమలో విష్ణువు 24 రూపాలను, ధ్యాన శ్లోకాలు, స్తంభాల ఆధారంగా శిల్పీకరించిన నరసింహుని రూపాలు ఇక్కడ అబ్బురుపరుస్తాయి. సారంగిపాణి, అనంతల, సానఖ, పద్మనిధి రూపాలు ప్రత్యేక ఆకర్షణ, రాతిరూపాలతో పాటు లోహ మూర్తులు ఇక్కడ విశిష్టతను



సంతరించుకున్నాయి. నాటి శిల్పుల నిపుణతను చూడాలంటే దేవస్థానంలోని కళ్యాణ మండపానికి వెళ్ళాలి. ఇక్కడి స్తంభాలపూ కత్తిమొన అంత పదునైన రూపాలతో , నాగబంధాలను , పల్లకీ మోసే బోయలను మలచిన తీరు అచ్చెరువొందిస్తుంది. అనూహ్యం అనిపించే రీతిన స్తంభాలపై నృత్యకులు, సంగీత కారులను మలచిన విధం అబ్బుర పరుస్తుంది. అలాగే కళ్యాణ మండపం ప్రదేశంలో ఏనుగులను సహజ మలుపులతో మలచిన తీరును, ముఖ మండపం అంతార్భాగాన్ని గర్భ గృహంలోని ద్రావిడ దేశపు శిల్ప కళారీతులను చూసి తీరాల్సిందే.

దక్షిణ భారత శిల్ప శాస్త్ర ధర్మాలను అనుసరిస్తూ వివిధ ప్రాంతాలకు చెందిన శిల్పకారులతో ఈ మండపాలు శిల్ప కళా వైశిష్ట్యాన్ని తమలో ఇముడ్చుకుని నేటికి సందర్శకులను అలరిస్తున్నాయి. పూసపాటి వారి పోషణ కాలంలో భక్తుల కోసం దేవాలయం వరకు మెట్లు ఏర్పడ్డాయి. ముఖ మండపం , గర్భ, గృహం మార్పులకు లోనయింది. కొండపై చిన్న జనావాస ప్రాంతం దిగువన పట్టణం అభివృద్ధిచెందింది.

### సింహగిరీశుడు

"శ్రీకర శుభకర ప్రణవ స్వరూపా లక్ష్మీనరసింహా.... పదునాలుగు లోకములన్నీ మొక్కే వరాహ నరసింహా" అంటూ వేనోళ్ల మొక్కే దేవదేవుడు లక్ష్మీనరసింహుడు. ఇలాంటి లక్ష్మీనరసింహ క్షేత్రాలు ముఖ్యంగా దేశంలో తొమ్మిది ఉన్నాయి. వాటిని నవవారసింహ క్షేత్రాలు అనే పేరుతో పిలుస్తారు. వాటిలో విశాఖ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్నసింహాచలం వరాహాలక్ష్మీనరసింహ స్వామి ఒకరు.

విశాఖ నగర పరిధిలో సముద్ర మట్టానికి సుమారు800 అడుగుల ఎత్తున సింహగిరిపై వేంచేసియున్న సింహాచలేశుని కొలువు భక్త జనకోటి హృదయంలో ఆధ్యాత్మిక భావాలను నింపుతోంది. హరినామా స్మరణే ఉచ్ఛ్వాస, నిశ్వాసలుగా ఉన్న ప్రహ్లాదుడిని హతమార్చడానికి చూపించవలసిందిగా నిలదీశాక అంత:పురంలోని స్థంభం నుంచి నరసింహ రూపంలో విష్ణుమూర్తి ప్రత్యక్షం అవుతాడు. అది చూసి హిరణ్యకశిపుడు పరుగులు తీయగా అతన్ని పట్టి తన వాడి గోళ్లతో నడుం విరిచి కడుపు చీల్చిన ప్రాంతాన్ని ఆహోబిలంగా, సంహరించిన అనంతరం తన శరీరం పరిశుభ్రం చేసుకున్న ప్రాంతాన్ని కృతశేషముగా, నృసింహుడు ఉగ్రరూపుడై ఉరకవేసిన ప్రాంతాన్ని పాపహారంగా, సింహం ఆకారంలో గల పర్వత ప్రాంతంలో ప్రహ్లాదుడి మొర విని శాంతి స్వరూపాన్ని పొందిన ప్రాంతాన్ని సింహాచలంగా చరిత్ర కధనాన్ని బట్టి ప్రజలు విశ్వసిస్తున్నారు. సింహాచలంలో వరాహ నరసింహుని రూపంతోను, లక్ష్మీ ఆకారంతోను విరాజిల్లుతూ పూజింప వీలుండే ఆకారాన్ని పొందమని ప్రహ్లాదుడు వరం కోరగా అవతరించిందే శ్రీశ్రీశ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి వారి అవతారం. హిరణ్యకశిపుడి మరణావంతరం. ప్రహ్లాదుడు సింహాచలంలో మొట్టమొదట ఆలయాన్ని నిర్మించాడు. అప్పట్లో ఆలయంలో ధూప దీప నైవేద్యాలు నిత్యం ఉండేందుకు వీలుగా అక్కడ ఒక పట్టణాన్ని నిర్మించి నృసింహ స్వామి అడుగు మోపిన మిగిలిన మూడు ప్రాంతాలలో స్వామిని సేవించడానికి ప్రహ్లాదుడు వెళ్లిపోతాడు.దీంతో సింహాచలంలో దుర్మార్గ వ్యాపారాలు పెంచుకున్న ప్రజలు స్వామివారి ధూప నైవేధ్య కార్యాలను గాలిలోకి వదిలేస్తారు. ఈ ప్రభావం వల్ల ప్రజలకు అనారోగ్యం హెచ్చుగా సోకడంతో పట్టణాన్ని వదిలివెళ్లిపోతారు. అయితే కొంతకాలం గడిచాక నృసింహుని ఆలయం ప్రకృతి ప్రభాడం చేత శిధిలమై నేలమట్టమవుతుంది. దేశాటనకు వెళ్లి వచ్చిన ప్రహ్లాదుడు స్వామి వారి ఆలయ పరిస్థితి గమనించి నిజ రూప దర్శనానికి వెతకడం ప్రారంభిస్తాడు.పర్వతం అంతా వెదికిన ప్రహ్లాదుడు ఒక పొదల మధ్యలో ఉన్న స్వామి వారిని చూసి ఆశ్చర్యపోయినట్లు చరిత్ర కధనం. దీంతో విశ్వకర్మను రప్పించి స్వామివారి విగ్రహానికి నూతనంగా రూపకల్పన చేసని అదే ప్రాంతంలో ప్రతిష్ఠింపచేస్తాడు. ఆ తరువాత ప్రహ్లాదుడు రాక్షస కన్యను వివాహమాడి రాజ్యాన్ని కొంత కాలం పరిపాలించి తన కుమారుడైన విరోచనుడికి పరిపాలనా బాధ్యతలు అప్పజెప్పి దైవకార్యంలో నిమగ్నమవు తాడు. అయితే ప్రహ్లాదుడు మధ్య వయస్సులో తనువు చాలించడంతో మళ్లీ స్వామి వారి ఆరాధనా కార్యక్రమాలు మరుగున పడిపోవడంతో ఆలయం శిధిలావస్థకు చేరి ధూపదీప కార్యాలకు నోచుకోలేదని చరిత్ర చెబుతోంది.

### పురూరవ చక్రవర్తి కృషితో మళ్లీ సింహాచలం కళకళ

ఇరవై నాలుగు గంగ దశలలో నిత్యవసంతంగా భాసిల్లిన సింహాచలం కొండపై ఊర్వశి పురూరవ చక్రవర్తి కృషి ఫలితంగ తిరిగి భక్తులకు దర్శనభాగ్యం లభించినట్లు పెద్దల కధనం. చిన్న ప్రహ్లాదుడు కోరినప్పుడు రెండు అవతారాలనే ఏకం చేసుకొని శ్రీ వరాహలక్ష్మీ నృసింహునిగా అవతరించిన స్వామి శ్రీ సింహాచలేశు డిని ప్రహ్లాదునడు బ్రహ్మాండమైన ఆరాధన చేసి తరించాడు. ఆ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Visakha+Samskruthi+April+2015**

* * *